## 2018 సం॥లో ములుగు సిద్ధాంతిగారి ఫలించిన జ్యోస్యాలు
### (కొన్ని మాత్రమే పొందుపరుచుచున్నాము)
### (శుభతిథి 2017-18, శుభతిథి 2018-19 పంచాంగం చూడండి)

- థాయ్‌లాండ్, ఇండోనేషియా – సుమిత్రా దీవులకు, ఫిలిప్పీన్స్ దీవులకు ప్రకృతి వైపరీత్యాలు.
- నవాజ్ షరీఫ్ జాతకం బాగాలేదని గత సంవత్సరం చెప్పిన జోస్యంలో మార్పు లేదు. ఈ సంవత్సరం నవాజ్ షరీఫ్ పరిస్థితి మరింత దరిద్రంగా ఉంది.
- క్రికెట్‌లో ఆస్ట్రేలియాకు చేదు అనుభవాలు.
- కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి చేదు అనుభవాలు.(నవగ్రహ సంచార భాష్యాలు)
- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్రహగతులు బాగాలేవు.
- సనాతన వైదిక ధర్మాలను, హిందూధర్మాన్ని అనుసరిస్తున్నవారికి గడ్డుకాలం.
- మేధాసంపత్తి, ఆధునిక పరిజ్ఞానం వక్రమార్గాన పడతాయి. దిగ్భ్రాంతికరమైన ఘటనలు జనులకు ఆశ్చర్యం, ఆందోళన కలిగిస్తాయి. పూజలు, యజ్ఞయాగాది క్రతువులు అధికం అవుతాయి. పవిత్ర క్షేత్రాల నుండి ఆధ్యాత్మిక చింతనాపరులను వెళ్ళగొడతారు. దేవాలయాలనే నమ్ముకుని జీవిస్తున్నవారిని బయటకు నెట్టివేస్తారు. బ్రాహ్మణుల స్థితి కడుదయనీయంగా మారుతుంది. భవిష్యభారతం (2018–19).
- బ్రాహ్మణ ద్వేషం కలిగినవారికి వేధించడానికి తగిన పదవులు, అధికారాలు లభిస్తాయి.
- పురాతన దేవాలయాల్లో ఆచారవ్యవహారాలు లేదా మత సంబంధిత విషయాల్లో తీసుకునే చర్యలు లేదా మార్పులు, జాతీయస్థాయిలో మార్పులు జరిగే సూచన.
- సినీహీరోల అభిమానుల మధ్య భేదాభిప్రాయాలు అన్ని హద్దులు దాటిపోతాయి.
- శాంతిభద్రతలు గాడితప్పుతాయి. గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.
- క్రికెట్ సహా అన్ని క్రీడలలో భారత్ రాణిస్తుంది.
- ఈ సంవత్సరం అకాల వర్షాల తాకిడి ఎక్కువ.
- మాజీమంత్రి చిదంబరం టోటల్ ఫ్యామిలీకి సిబిఐ వల్ల తప్పని చిక్కులు.
- ప్రత్యేక ప్యాకేజీ ఏమీలేదు – ప్రత్యేక మోసమే.
- అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే అవకాశం గ్రహగతులరీత్య కనిపించడం లేదు. దొంగల సొమ్ము దొరల పాలు.
- ఇస్రో ముప్పన్నెల విజయాలు కొనసాగుతాయి. చిన్న చిన్న అపశృతులు జరిగే అవకాశం ఉంది.
- బి.సి.సి.ఐ. కుళ్ళు రాజకీయాలకు సుప్రీమ్ కోర్టు మొట్టికాయ.
- విరాట్ కోహ్లీ, రోహిత్‌శర్మ, ఉమేష్‌యాదవ్, కులదీప్ యాదవ్, రహనే, శిఖర్‌ధావన్, పుజారా, అశ్విన్ కుమార్, రవీంద్ర జడేజా చక్కగా రాణిస్తారు. గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.

- ❖ తమిళనాడు రాజకీయాలలోకి రజనీకాంత్ రంగప్రవేశం.
- ❖ సెల్ఫీ పిచ్చి ముదిరితే అదే ఆఖరి ఫోటో.
- ❖ సిరియాలో ఆగని హింస.
- ❖ దేశ ఆర్థికపరిస్థితి పూర్తిగా దిగజారుతుంది.
- ❖ తమిళనాడులో పెత్తనం బి.జె.పి.దే
- ❖ ఇమ్రాన్‌ఖాన్‌కి గెలిచే అవకాశాలు ఉన్నాయి.
- ❖ కర్ణాటకలో రాజకీయ అనిశ్చితస్థితి సంభవం.
- ❖ కొన్ని రాష్ట్రాలో ఎన్నికల్లో బిజెపికి బలం తగ్గుతుంది.
- ❖ ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ సమతుల్యత లోపిస్తుంది.
- ❖ రౌడీయిజానికి, దౌర్జన్యాలకు పునర్జన్మలు.
- ❖ గవర్నర్‌ల వ్యవస్థల పరువు పోతుంది.
- ❖ కర్ణాటకలో బిజెపి పరాజయం.
- ❖ దాదాపుగా అన్ని రంగాలలో ఆర్థికపరిస్థితి కటకట.
- ❖ పి.వి. సింధు రాణిస్తుందని గత రెండు సంవత్సరాల నుండి చెప్పిన జోస్యంలో మార్పు లేదు. ఈ సంవత్సరం కొన్ని చేదు అనుభవాలు ఎదురు కావచ్చు.
- ❖ జ్యోతిరాదిత్య సింధియా జాతకంలో రాజయోగం నడుస్తోంది.
- ❖ రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే అధికార కిరీటం కోల్పోతుంది.
- ❖ **కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి జాతకం బాగుంది. రాజయోగం**
- ❖ ఎ.సి.బి.కి చిక్కనున్న టౌన్‌ప్లానింగ్ అధికారి. (సంచలనం)
- ❖ ఇస్రో ఘనవిజయాల పరంపర కొనసాగుతుంది. (చిన్న అపశృతి చోటుచేసుకుంటుంది) (ఒక రాకెట్ ప్రయోగం విఫలమైంది)
- ❖ అన్నా డి.యం.కెలో అంతర్గత రాజకీయాలు కొంపదీస్తాయి.
- ❖ దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థలు చిన్నాభిన్నం. బ్యాంకింగ్ వ్యవస్థ దెబ్బ తింటుంది.
- ❖ అమెరికాలోని ప్రధాన నగరాలలో విచ్చలవిడి గన్‌కల్చర్ – పేలుళ్ళు (నేటి అమెరికా పరిస్థితి ఇదే)
- ❖ కార్పోరేట్ హాస్పటల్స్ దోపిడికి అడ్డుకట్ట వేసే నాథుడే లేదు.
- ❖ చైనా అధినేత జిన్‌పింగ్ వక్ర వ్యాఖ్యలు – వివాదాస్పద వ్యాఖ్యలు – పాకిస్థాన్‌పై అమిత ప్రేమ (జిన్‌పింగ్ పరమనీచుడని వ్రాయడం జరిగింది)
- ❖ దొంగబాబాల వికృతచేష్టలు పెరుగుతాయి, పట్టుబడతారు. (డేరా బాబా పట్టుబడ్డాడు)
- ❖ చైనాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతింటాయి.
- ❖ కార్పోరేట్ స్కూల్స్, కాలేజీలకు విద్యా వ్యాపారానికి పెద్దల ప్రోత్సాహకాలు.
- ❖ లల్లూప్రసాద్ యాదవ్ గ్రహస్థితి ఏమాత్రం బాగాలేదని గత సం॥రం చెప్పిన జోస్యంలో మార్పులేదు.

- నిర్భయచట్టం ప్రశ్నార్థకం ? మహిళలకు రక్షణ లేదు.
- బ్యాడ్మింటన్‌లో రాణించనున్న మరో తెలుగుతేజం. (కిడాంబి)
- వీధి పోరాటాలు ముమ్మరం అవుతాయి (ఆంధ్రప్రదేశ్)
- ఈ సంవత్సరం విడాకుల సంఖ్య, కిడ్నాప్‌ల సంఖ్య, ఆత్మహత్యల సంఖ్య, ప్రకృతి బీభత్సాల సంఖ్య, నీటి ప్రమాదంలో చనిపోయేవారి సంఖ్య, డ్రంక్ & డ్రైవ్‌లో మరణించేవారి సంఖ్య ఎక్కువవుతుంది.
- సనాతన వైదిక ధర్మాలను హిందూ ధర్మాన్ని అనుసరిస్తున్నవారికి గడ్డుకాలం.
- డబ్బింగ్ సీరియల్స్‌కు జనాదరణ. తెలుగు సీరియల్స్‌కు గడ్డుకాలం.
- ప్రభుత్వరంగ బ్యాంకులు దివాలా బాటలోనే ఉంటాయి.
- ఇన్‌ఫోసిస్ బలం పుంజుకుంటుంది.
- ఫార్మారంగం మరియు అనుబంధ రసాయన పదార్థాల కంపెనీలు బాగుంటాయి.
- అల్యూమినియం, కాపర్, నికెల్, లెడ్, ఇనుము, గోల్డ్, సిల్వర్, క్రూడ్ ఆయిల్, గ్యాస్ ధర కలిగి ఉంటాయి.
- క్యాలిఫోర్నియాలో తీవ్రమైన జలబీభత్సం – ప్రకృతి వైపరీత్యాలు, జనజీవనం అస్తవ్యస్తం.
- బ్యాంక్ వ్యవహారాలలో కస్టమర్లకు ఇబ్బందులు.
- ఉత్తరప్రదేశ్‌లో శాంతిభద్రతలు అదుపు తప్పుతాయి. పరిపాలనపై విమర్శలు.
- మొత్తంమ్మీద చిన్న బడ్జెట్ సినిమాలకు కాలం అనుకూలంగా ఉంది.
- మత్తుకు బానిసై ఏ పనికైనా సిద్ధపడతారు (యువత)
- దేవాలయాల్లో అధర్మ సంఘటనలు – అవినీతి పనులు (కలికాలం)
- పశుదాణా ఖరీదు విపరీతంగా పెరుగుతుంది.
- గంజాయి సాగులో అత్యంత పురోగతి – వాడకంలోనూ అధిక పురోగతి.
- దోపిడీలో కార్పోరేట్ కాలేజీలకు ఏదీ సాటిరాదు – అంగట్లో సరుకు – విద్య.
- ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడులకు ప్రకృతి కన్నెర్ర వల్ల నష్టం.
- తెలుగు చిత్రపరిశ్రమలో వెల్లువెత్తనున్న చిన్నతరహా సినిమాలు.
- అవిభాజ్యం కానున్న ఉన్నత న్యాయస్థాన విభజన.
- ఇసుక, ఇటుక వ్యాపారులకు బంగారు రోజులు.
- విడాకులు తీసుకునేవారి సంఖ్య అధికమవుతుంది.
- ఆంధ్రప్రదేశ్‌లో బోర్డ్ తిప్పేసిన ఫైనాన్స్ కంపెనీ, బాధితులకు ఊరట లభించదు.
- హైదరాబాద్‌లో నూతన పెట్టుబడులు – నూతన కంపెనీలు వస్తాయి.
- ప్రజలలో మానసిక బలహీనతలు ఎక్కువవుతాయి. దీని ఫలితంగా ఆత్మహత్యలు అధికమయ్యే అవకాశం ఉంది.
- టూరిజం ఓ సాహసకృత్యం – మానసిక ఉల్లాసం కాదు.
- బ్యాంకులలో అతిపెద్ద కుంభకోణాలు బయటపడతాయి.

- రాహుల్‌గాంధీ వినూత్న వైఖరి ప్రజాకర్షణకు దారితీస్తుంది.
- వేలాదిగా తరలనున్న పశువులు, కబేళాలే ఆశ్రయాలు.
- రైతులు పండించిన ఏ పంటకైనా గిట్టుబాటు ధర రాదు.
- రాష్ట్రాలకు కాగ్ మొట్టికాయలు.
- విరాట్ కోహ్లీ ముక్కుకు విక్స్ రాసుకోకపోయిన ఆటలో రాణిస్తాడు.
- టెక్సాస్, ఫ్లోరిడాతో సహా అనేక ప్రాంతాలు బీభత్సభయానక ప్రకృతి వైపరీత్యాలు.
- ఫిలిప్పీన్స్‌కు తీవ్రమైన ప్రతికూల కాలం.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అగ్నిపరీక్షా కాలం.
- అమిత్‌షా ప్రాధాన్యత మరింతగా పెరుగుతుంది.

## ప్రథమతాంబూలము (రాజతాంబూలము)

నిత్య పూజలలో, వివాహానికి వచ్చిన అతిథులకు మరియు శుభకార్యాలలో, నోములలో, వ్రతాలలో అతిథులకు, ముత్తైదువులకు ఇవ్వడానికి దైవకార్యక్రమాలలో ఉపయోగించదగినది, ఇవ్వదగినది. ఇది రాజతాంబూలం. సాంప్రదాయబద్ధమైన తాంబూలం. ఇది ప్రతినిత్యం పూజలలో ఉపయోగించదగినది. శంఖుస్థాపన, గృహప్రవేశం, ఓణీల పండగ వీటన్నింట్లోనూ ఉపయోగించదగిన పవిత్రమైన తాంబూలం ప్రథమతాంబూలం. లలితాసహస్రనామాలలో అంతర్గతంగా చెప్పబడ్డ విశేషమైన తాంబూలం. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రం ఈ ప్రథమతాంబూలం. అందరికి సమస్త శుభాలను చేకూరుస్తుంది ఈ తాంబూలం. ద్వాపరయుగం నాటిది. రాజసూయయాగం చేసిన ధర్మరాజు శ్రీకృష్ణునకు ఇచ్చిన ప్రథమ తాంబూలం ఇదే.

## లక్ష్మీప్రమిదలు (పవిత్రాలు) - ఆవుపేడతో చేసిన ప్రమిదలు

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాదనకన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాదన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక్క నిమిషం నీళ్లలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి.

## లక్ష్మీకటాక్షం

ఇది ఒక విశిష్టమైన దేవతావృక్షాల హోమభస్మం. అష్టలక్ష్మీ ఆవాహన చేసి పవిత్రమైన సమిధలతో స్వాతినక్షత్రం రోజున హోమం చేస్తారు. ఆ హోమభస్మంలో కొన్ని విశిష్టమైన, ఆకర్షణీయమైన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందే మూలికలభస్మాన్ని కలుపుతారు. దీనిని ముఖానికి రాసుకోవాలి. మామూలు పౌడర్ వాడుకున్నట్లుగా వాడుకోవచ్చు. దీనివల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుందని మహర్షుల ఉవాచ.